- రాబోయే రోజుల్లో కడప వృద్ధి రేటు ఏడుకు..
- త్వరలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణంపై జిందాల్ ప్రతినిధులతో సమావేశం
- కొప్పర్తి కడపకు గేమ్ చేంజర్
- ప్రతి కుటుంబానికి ఆదాయం కల్పించడమే లక్ష్యం
- నిరుద్యోగులను గుర్తించేందుకు సర్వే
- రైతులు పండ్ల తోటల సాగుకు మొగ్గుచూపాలి
- మహిళా సంఘాలకు పరిశ్రమల ఏర్పాటు
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

"ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇక్కడ బంగారు పంటలు పండించే భూములున్నాయి. రాబోవు రోజుల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుంది. కడప జిల్లాను హార్టికల్చర్, పరిశ్రమలకు కేంద్రంగా మారిస్తే జిల్లా రూపురేఖలే మారిపోతాయని సీఎం భావిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి" అని కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవలే కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించారు. కడప జిల్లా అభివృద్ధికి సంబంధించిన చర్చ, కొత్త సంవత్సరం 2025 ప్రారంభం అయిన సందర్భంగా జిల్లా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించారో ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వివరించారు.

- (కడప-ఆంధ్రజ్యోతి)



సీఎం ప్రత్యేక దృష్టి

ప్రశ్న: జిల్లా ప్రగతికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించారు

జవాబు: జిల్లా అభివృద్ధికి రూట్‌మ్యాప్ తయారు చేశాం. అటు పారిశ్రామికంగా, ఇటు మూసధోరణితో ఉన్న పంటల నుంచి రైతులను హార్టికల్చర్ ఇతర వాణిజ్యపంటల వైపు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

ప్రశ్న: పారిశ్రామికంగా, హార్టికల్చర్ హబ్‌గా ఎలా సాధ్యం

జవాబు: జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒకప్పుడు కడప జిల్లా వృద్ధి రేటు 17, 18 స్థానంలో ఉండేది. ఇప్పుడు 11వ స్థానంలో ఉంది. రాబోవు రోజుల్లో 5, 7 స్థానాల్లో ఉంటుంది. ఇక్కడ వనరులు పుష్కలంగా ఉన్నాయి. 18నుంచి 30సంవత్సరాల మధ్య యువత ఎక్కువగా ఉంది. సారవంతమైన నేలలున్నాయి. నీటి సౌకర్యం పెరుగుతుంది. రాబోవు రోజుల్లో మరింత నీటి వనరులు వస్తున్నాయి. అందుకే కడపను అటు హారికల్చర్, ఇటు పారిశ్రామిక అభివృద్ధికి దిక్సూచిగా మార్చాలనుకున్నారు. ఇందులో భాగంగా 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నారు.



ప్రశ్న: పండ్లతోటల వైపు రైతులను ఎలా మొగ్గు చూపిస్తారు

జవాబు: జిల్లాలో గత మూడేళ్లలో వ్యవసాయాన్ని పరిశీలిస్తే.. ప్రత్యేకంగా వరి రైతులకు ఒరిగిందేమీ లేదు. పండ్లతోటల్లో చీనీ, ఇతర పంటలు తుఫానులు వచ్చినా తట్టుకోగలుగుతాయి. కనీసం పంట బాగుంటే ఎకరాకు లక్ష నుంచి 2 లక్షలు ఆదాయం వస్తుంది. ఇక ప్రొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశెనగకు డిమాండ్ ఉంది. పెసర, మినుము తదితర వాటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. దిగుబడి బాగుంటుంది. అందుకే రైతులను వచ్చే ఖరీఫ్ నుంచే సంప్రదాయ వరి సాగు నుంచి డైవర్ట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.

ప్రశ్న: పారిశ్రామికపరంగా కడపను ఎలా ముందుకు తీసుకెళతారు

జవాబు: కడప జిల్లా అభివృద్ధికి కొప్పర్తి ఒక బిగ్ గేమ్ చేంజర్‌లాంటిది. కేంద్రం దానిని స్మార్ట్ ఇండస్ట్రియల్‌గా గుర్తించింది. కొప్పర్తి పారిశ్రామికవాడను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎంపిక చేసింది. 2,590 ఎకరాల్లో డెవలప్ చేసింది. రూ.1250 కోట్లతో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించింది. ఇక్కడ రెండు పెద్దపరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. నీటి సౌకర్యం పూర్తి అయితే ఇక్కడున్న ఫీల్‌గుడ్‌తో పరిశ్రమలు మరిన్ని ముందుకు వస్తాయి.

ప్రశ్న: ఉక్కుఫ్యాక్టరీ పరిస్థితి ఏంటి

జవాబు: జమ్మలమడుగు వద్ద జిందాల్‌కు అప్పగించారు. ఆ సంస్థ పనులు చేపట్టింది. త్వరలో జిందాల్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎంవోయూ ప్రకారం ఎప్పటిలోగా పూర్తి చేయాలి.. ప్రభుత్వం నుంచి చేయాల్సిన పనులేంటో కల్పించి త్వరితగతిన ఉక్కు ఫ్యాక్టరీకి రూపకల్పన చేస్తాం.

ప్రశ్న: యువతకు ఉపాధి పరిస్థితి ఏంటి

జవాబు: సీఎం చంద్రబాబు ప్రతి కుటుంబానికి కనీసం 15 నుంచి 20వేల రూపాయలు సుస్థిర ఆదాయాన్ని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లావ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధిపై సర్వే చేస్తున్నాం. సర్వే పూర్తయిన తరువాత ఎంత మందికి శిక్షణ ఇవ్వాలి అనే విషయంలో గ్రామ, మండల, తాలూకా, జిల్లాస్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తాం. దీని కోసం అందరికీ అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. కడప తదితర ప్రధాన పట్టణాల్లో జాబ్‌మేళాలు నిర్వహిస్తాం.

ప్రశ్న: జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులు మళ్లీ వెనక్కి వస్తున్నారు

జవాబు: ఆయా కంపెనీలు క్వాలిఫికేషన్, టాలెంట్ బట్టి ఉద్యోగాలు ఇస్తాయి. తొలినాళ్లలో తక్కువ జీతంతోనే ఇస్తారు. తరువాత జీతాలు పెంచుతారు. ఇప్పటి దాకా జాబ్‌మేళా ద్వారా చెన్నై, బెంగళూరు, హైదరాబాదుల్లో ఉద్యోగాల కోసం ఎంపిక చేసి చేతులు దులుపుకునేవారు. ఈసారి అలా కాకుండా తొలి మూడునెలల పాటు వారి వసతులపై దృష్టి పెట్టాం. జీతం తక్కువ అని వెనక్కి రాకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ చేస్తాం. అక్కడ వసతులు ఆ సంస్కృతికి అలవాటుపడేలా చేస్తాం. అలా చేయడం వల్ల వెనక్కి రారు.

ప్రశ్న: మహిళలకు చేయూత గురించి..

జవాబు: జిల్లాలో కొప్పర్తి పారిశ్రామికవాడ పెద్ద ఊతమైతే.. డ్వాక్రా మహిళలకు ఏటా వెయ్యి కోట్లు రుణం అందిస్తున్నాం. ఈ రుణాలను నాలుగు అయిదు రెట్లు పెంచాలనుకున్నాం. డ్వాక్రా సంఘాలతో స్థానికంగా ఎంఎస్‌ఎంఈ సూక్ష్మ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తాం. కనీసం సంవత్సరానికి పదివేల మందిని డైవర్ట్ చేస్తే నాన్ అగ్రికల్చర్ ఫాం కింద ఇవి డెవలప్ అవుతాయి. కుటుంబాలకు ఆర్థికంగా సుస్థిరత ఏర్పడుతుంది. అలాగే పాడిపరిశ్రమను ప్రోత్సహిస్తాం.

ప్రశ్న: వేసవిలో తాగునీటి కోసం ప్రణాళికలు

జవాబు: జిల్లాలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్లాన్‌ను అమలు చేస్తున్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడెక్కడ తాగునీటి సమస్య ఉందో గుర్తించి అక్కడ నివారించేందుకు ప్లాన్ చేస్తున్నాం. ఇక కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగులో నిర్వహణ లోపం కారణంగా నీటి సమస్య ఏర్పడుతోంది. కడపలో రోజూ తాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాం. ఇదే విధానాన్ని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందులలో అమలు చేస్తాం.

ప్రశ్న: జిల్లాలో పెండింగు ప్రాజెక్టులున్నాయి..

జవాబు: ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను ఒక ప్రాధాన్యతగా తీసుకుంది. జిల్లాలో జీఎన్ఎస్ఎస్-2 ను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాం. ఇది పూర్తయితే 1.50 లక్షల ఎకరాలకు సాగునీరందుతుంది. అలాగే కడపకు శాశ్వత తాగునీరు అందుతుంది.

ప్రశ్న: జాతీయ రహదారులకు భూసేకరణ సమస్య

జవాబు: నిర్మాణం కానున్న ఆరు జాతీయ రహదారులు కడప జిల్లా అభివృద్ధికి ఒక హార్ట్ లాంటివి. ఇవి పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగవుతుంది. ఈ రహదారులకు సంబంధించిన భూసమస్య పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసుకుని రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో ఇళ్ల నిర్మాణం పురోగతి ఏమిటి

జవాబు: ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. వంద రోజుల గృహ నిర్మాణాల ప్రోగ్రెస్‌లో 11వేల ఇళ్లను పూర్తి చేయాలనుకున్నాం. ఆదిశగా కార్యాచరణ పూర్తి చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండేలా చేస్తాం.

తెగ తాగేశారు

- నూతన సంవత్సర సందర్భంగా భారీగా మద్యం అమ్మకాలు
- 18,894 కేసుల లిక్కరు, 8,549 కేసుల బీర్లు అమ్మకాలు
- రూ.14 కోట్ల 52 లక్షల వ్యాపారం
- కిటకిటలాడిన హోటళ్లు.. బిర్యానీ కోసం ఎగబడ్డ జనం



కడప క్రైం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మందుబాబులు మద్యం తెగ తాగేశారు. మూడు రోజుల్లోనే రూ.కోట్లలో వ్యాపారం జరిగిందంటే ఏ స్థాయిలో తాగారో ఇట్టే తెలిసిపోతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమద్యం షాపుల బదులు ప్రైవేటు వైన్‌షాపులు వచ్చాయి. దీంతో వైన్‌షాపుల్లో అన్నిరకాల బ్రాండ్ల మద్యం అందుబాటులోకి వచ్చింది. అంతేకాకుండా ప్రభుత్వం మద్యం ధరలు కూడా భారీగా తగ్గించింది. ఈ నేపథ్యంలో మద్యంప్రియులు తమకు నచ్చిన బ్రాండ్లను తాగి తూగారు. 31వతేదీ కి ముందు నుంచే స్టాకు తెప్పించుకోవడంతో మూడురోజుల పాటు మద్యంసేల్స్ గత ఏడాదితో పోలిస్తే బాగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు. రెండురోజులపాటు ప్రభుత్వం మద్యంషాపులు, బార్లకు రాత్రి ఒంటిగంట వరకు తెరిచి ఉంచవచ్చని అనుమతించడంతో మద్యంషాపులు కిక్కిరిసిపోతాయి.

వైఎస్ జగన్ ప్రభుత్వంలో ధరలు పెరగడం, దానికి తోడు కొన్ని బ్రాండ్లే అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అన్ని బ్రాండ్లు అందుబాటులోకి రావడంతో మద్యంప్రియులు స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి ఎంజాయ్ చేశారు. 31వ తేదీ రాత్రి అన్ని మద్యంషాపులు మందుబాబులతో కిటకిటలాడాయి. ఈ మూడురోజుల్లో 18,894 కేస్‌ల లిక్కరు, 8,549 కేస్‌ల బీర్లు అమ్మకం అయ్యాయి. మొత్తం రూ.14,52,67,000లు వ్యాపారం జరిగిందని అధికారులు తెలుపుతున్నారు. దీన్నిబట్టి ఏ స్థాయిలో తాగారో ఇట్టే అర్థమవుతుంది., ఇక మద్యంతో పాటు వాటర్ బాటిల్స్, కూల్‌డ్రింక్స్ స్టఫ్‌గా మాంసం, బిరియాని సేల్స్ చూస్తే రూ.కోట్లలోనే వ్యాపారాలు జరిగాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 వరకు హోటళ్లు కిక్కిరిసిపోయాయి. సెలబ్రేషన్స్ సందర్భంగా కేక్‌లు కూడా హాట్‌హాట్‌గా అమ్ముడుబోయాయి.

రోడ్లపై పోలీసుల గస్తీ

కడప నగరంలో యువత ద్విచక్ర వాహనాల్లో కేరింతలు కొడతారనే ఉద్దేశ్యంతో ఎస్పీ ఆదేశాల మేరకు 31న రాత్రి 10గంటల నుంచి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్ల సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్‌తో పాటు బండ్ల సైలెన్సర్లను తొలగించి ఇష్టానుసారంగా వాహనాలు నడపకుండా పోలీసులు చెక్ పెట్టారు. దీంతో గతంతో పోలిస్తే రోడ్లపై యువత సందడి అంతగా కనిపించలేదు. ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు.



హోటల్‌లో బిర్యానీ కోసం ఎదురుచూస్తున్న జనం

వేంపల్లె సుమంగళి బొటిక్‌లో కాలిపోయిన దుస్తులు, మిషన్లు, ఇతర వస్తువులు



బొటిక్‌లో అగ్నిప్రమాదం

- దాదాపు రూ.2కోట్ల నష్టం

వేంపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): వేంపల్లెలోని రెడ్డినగర్‌లో ఉన్న సుమంగళి బొటిక్‌లో అగ్నిప్రమాదం జరిగింది. బుధవారం మధ్యాహ్నం దుకాణంలో ఎవరూలేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకోవడంతో షాపులో ఉన్న బట్టలు, మిషన్లు, ఇతర వస్తువులు కాలిపోయి సుమారు రూ.2కోట్ల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. బొటిక్ నిర్వాహకులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రెడ్డినగర్‌లో సుష్మ, ప్రసాదరెడ్డి కొన్నేళ్లుగా సుమంగళి బొటిక్ నిర్వహిస్తున్నారు. బట్టల అమ్మకంతో పాటు బట్టలు కుట్టించి ఇస్తుంటారు. జనవరి, సంక్రాంతి పండుగల సీజన్ అయినందున షాపులో పెద్దఎత్తున స్టాకు ఉంది. జనవరి 1వ తేదీ కావడంతో ఎద్దులకొండపై జరుగుతున్న కల్యాణోత్సవానికి సుష్మ దంపతులు వెళ్లారు. ఇక్కడ పనిచేస్తున్న టైలర్లు మధ్యాహ్నం ఒంటి గంటకు తాళం వేసి భోజనానికి వెళ్లారు. 1.30గంటల ప్రాంతంలో బొటిక్ దుకాణంలోంచి కాలిన వాసన, పొగ రావడంతో ఆ దారిలో పోతున్న వారు గమనించి చుట్టుపక్కల వారికి, సుష్మ దంపతులకు సమాచారం ఇచ్చారు. వెంటనే బొటిక్‌లో పనిచేసే టైలర్లు వచ్చి తాళం తీసి మండుతున్న షాపులో నుంచి కొన్ని వస్తువులను బయటకు తీశారు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. అప్పటికే బట్టలతో పాటు కుట్టుమిషన్లు, కుర్చీలు, ర్యాకులు, ఇళ్లంతా కాలిపోయింది. పక్క రూములో ఉన్న కొన్ని బట్టలను మాత్రమే పక్కకు తీయగలిగారు. దీనితో సుమారు రూ.2కోట్ల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. జిల్లా ఫైర్ అధికారి ధర్మారెడ్డి, వేంపల్లె ఫైర్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికారప్రతినిధి తులసిరెడ్డి, వేంపల్లె టీడీపీ పరిశీలకులు రఘునాథరెడ్డి, రవితేజరెడ్డి, మండల కన్వీనర్ మునిరెడ్డి పరిశీలించి బాధితులను పరామర్శించారు.



బాధితురాలితో మాట్లాడుతున్న జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, కాంగ్రెస్ నేత తులసిరెడ్డి తదితరులు

జిల్లాకు చేరుకున్న కేంద్ర మంత్రి

కడప కలెక్టరేట్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్ర సహాయమంత్రి జితేంద్రసింగ్ రెండురోజుల పర్యటనలో భాగంగా బుధవారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. రాత్రి 10గంటలకు కడప నగరంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. ఈయనకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర సహాయమంత్రిని ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, పుత్తాకృష్ణచైతన్యరెడ్డి తదితరులు కలిశారు.

కాగా.. కేంద్ర సహాయ మంత్రి గురువారం ఉదయం 8-30 నుంచి 9-30 గంటల వరకు అధికారులతో ఆకాంక్షల జిల్లా కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం సీకేదిన్నె మండలంలోని నాగిరెడ్డిపల్లి, బుగ్గలపల్లి గ్రామాల్లో విలేజ్ హెల్త్‌క్లినిక్, ఆయుష్మాన్ భవ, అంగన్వాడీ సెంటర్, వాటర్ వేస్ట్ కన్వర్షన్ ప్లాంట్‌లను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1-20 గంటలకు యర్రగుంట్లలోని జువారీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. భోజనం అనంతరం 2-55 గంటలకు జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామం చేరుకుంటారు. ఎస్ జీహెచ్ గ్రూపులతో అక్షరాస్యత, ఆహారం, బ్రౌన్‌రైసెస్, మిల్లెట్స్, స్కిల్ డెవలప్మెంట్ స్పీడప్ తదితర అంశాలపై సాయంత్రం 5 గంటల వరకు సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటకు చేరుకుంటారు. 6-30 వరకు గండికోట పోర్ట్, టూరిజం ప్లేస్‌లను పరిశీలిస్తారు. రాత్రి 8 గంటలకు కడప ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. 3వ తేదీ శుక్రవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉదయం 10-30 నుంచి 11-30 గంటల వరకు సమావేశమవుతారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుపతికి వెళతారు.

చర్చిలు, ఆలయాలలో సందడి

నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా చర్చిలు, ఆలయాల్లో సందడి నెలకొంది. క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేయగా.. హిందువులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి దైవదర్శనం చేసుకున్నారు. పిల్లల మొదలు పెద్దల వరకు జనవరి 1ని పండగ వాతావరణంలో జరుపుకున్నారు. తెలిసిన వారు తెలియని వారు అనే భేదం లేకుండా కనిపించిన వారందరికీ 'హ్యాపీ న్యూఇయర్' చెప్పారు.



దేవునికడప వేంకటేశ్వరుని ఆలయంలో స్వామి దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు





ప్రొద్దుటూరు ఎస్పీజీ-2 చర్చిలో ప్రార్థనలు



అయ్యా.. జీతాలు ఇవ్వండి

- వైవీయూ అకడమిక్ కన్సల్టెంట్ల ఆకలి కేకలు
- పండగపూటా పస్తులేనా..

కడప ఎడ్యుకేషన్, జనవరి1(ఆంధ్రజ్యోతి): ఏ ఉద్యోగికైనా నెల జీతం రాకపోతే ఇబ్బందే.. వస్తుందో రాదో తెలియకపోతే మరింత ఇబ్బంది. జీతాలు రావని ఖర్చులు ఆగవు కదా.. నెల వచ్చేసరికి ఎంత లేదన్నా ఇంటి అద్దెలు.. కరెంటు బిల్లులు.. ఇంటిలోకి నెలసరి సరుకుల ఖర్చులు తప్పనిసరి. ఇది అందరికీ తెలిసిన వాస్తవమే. ఎంత ఉన్నతాధికారికైనా ఈ ఖర్చు కామన్. అటువంటిది చిరుద్యోగులైన వైవీయూ అకడమిక్ కన్సల్టెంట్లకు రెండు నెలలుగా జీతాలు రాకున్నా ఎవ్వరూ పట్టించుకోలేదు. ఆయా ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. తమకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమ పేర్లు చెబితే ఎక్కడ ఇబ్బంది పెడతారో అని భయపడుతున్నారు. "అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నాం. రెండు నెలల పాటు జీతాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఎంతకాలం జీతాలు లేకుండా పనిచేయమంటారు. ఇది మీకు న్యాయమేనా కాస్త ఆలోచించండి" అంటూ వైవీయూ అకడమిక్ కన్సల్టెంట్‌లు ఆవేదన వ్యక్తం చేశారు.

125 మందికి అందని జీతం

జీతం నాలుగు రోజులు ఆలస్యమైతే చాలు ప్రభుత్వ ఉద్యోగులు గగ్గోలు పెడుతుంటారు. అలాంటిది ఒక నెల కాదు రెండు నెలల పాటు జీతాలు రాకపోతే ఆ ఉద్యోగుల కుటుంబాల్లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉంటాయో ఎవరైనా ఊహించుకోవచ్చు. అది కూడా పండుగ నెలలో ఇంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్లు దాదాపు 73 మంది విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్సార్ ఇంజనీరింగ్ కలాశాలలో మరో 52 మంది పనిచేస్తున్నారు. మొత్తం 125మందికి పైగా ఉన్నారు. వీరికి నవంబరు నుంచి వైవీయూ జీతాలు ఇవ్వడం లేదు. జీతాలివ్వాలని వైవీయూ ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన లేదు. తమకిచ్చే చాలా చాలనీ వేతనం కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన చెందుతున్నారు. ఇపుడు న్యూ ఇయర్ వచ్చింది. దీంతో పాటు సంక్రాంతి కూడా వస్తుంది. ఇది ఎలా చేయాలా అని వీరు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జీతాలు ఇవ్వాలని లేదంటే సంక్రాంతి పండగకు పస్తులు ఉండాల్సి వస్తుందని వాపోతున్నారు.


జీతాలివ్వకపోతే రోడ్డున పడతాం

"కిరాణా దుకాణం వద్ద ఖాతా పెట్టాను. రెండు నెలల పాటు సరుకులు అరువు ఇచ్చాడు. ఇప్పుడు ఇవ్వనంటున్నాడు. ఇద్దరు పిల్లలతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఈ నెలలో జీతాలు పడకపోతే వచ్చే నెలలో కుటుంబం రోడ్డున పడిపోతుంది" అంటూ ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ కన్సల్టెంట్ ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టించుకోని వైవీయూ అధికారులు

వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగింది. దీంతో ఆ పార్టీని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారు. కొత్త ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని గంపెడాశతో ఎదురుచూశారు. అయితే వైవీయూలో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులందరికి ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తున్నారు. కేవలం అకడమిక్ కన్సల్టెంట్లను మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై పలు మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇదిగో అదిగో అంటున్నారు తప్ప జీతాలు మాత్రం ఇవ్వడం లేదు. వైవీయూ అధికారులు స్పందించి జీతాలు చెల్లిస్తే వీరికి ఊరట కలిగించినట్లు అవుతుంది.

సీఎఫ్ఎంఎస్ ప్రాబ్లం..



సీఎఫ్ఎంఎస్‌లో టెక్నికల్ ప్రాబ్లం ఉండడంతో అకడమిక్ కన్సల్టెంట్ల జీతాలు కొంచెం ఇబ్బంది అయింది. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడాము. ఒకటి రెండు రోజుల్లో వైవీయూ జనరల్ ఫండ్ నుంచి ఒక నెల జీతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాం. రిజిస్ట్రార్ లీవ్‌లో ఉన్నారు. ఆమె వచ్చిన వెంటనే జీతాలు ఇస్తాం. ఇది కేవలం టెక్నికల్ ప్రాబ్లం మాత్రమే. మరేమీ కాదు.

- ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, వైస్‌చాన్సలర్



ముంపు పంచాయతీల పునర్విభజన ఎప్పుడో...

- పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలను బాయ్‌కాట్ చేసిన దత్తాపురం వాసులు
- అయినా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వం పైనే ఆశలు

కొండాపురం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు కింద ముంపునకు గురైన పంచాయతీల పునర్విభజన కాకపోవడంతో నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నారు. గండికోట ప్రాజెక్టు కింద 22 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఈ గ్రామాలకు కొండాపురం మండలంతో పాటు ఇతర మండలాల్లోనూ పునరావాసం కల్పించారు. పునరావాసం కింద కొన్ని పంచాయతీలను యధాతదంగా ఉంచారు. అయితే మరికొన్ని పంచాయతీలను ముంపునకు గురికాని పంచాయతీల్లో కలిపారు. పునరావస కేంద్రం ఉన్న రెవెన్యూ భూమిలో పంచాయతీలను కలపారు. అయితే ముంపునకు గురికాక ముందు ఉన్న పంచాయతీలను యధాతదంగా ఉంచాలని ఆయా పంచాయతీల నిర్వాసితులు కోరుతున్నారు.

గ్రామసభలు నిర్వహించినా...

పంచాయతీలను వీలీనం చేసేటప్పడు ప్రజల అభిప్రాయాలను తీసుకోవాల్సి ఉంటుంది. అభిప్రాయాలను తీసుకున్నా అందుకు విరుద్ధంగా తమ పంచాయతీలను వీలీనం చేశారంటూ ముంపు వాసులు మండిపడుతున్నారు. గతంలో మండలంలోనే పెద్ద పంచాయతీగా ఉన్న దత్తాపురం పంచాయతీని, అలాగే బుక్కపట్నం, బొమ్మేపల్లె పంచాయతీలను కె.సుగుమంచిపల్లె పంచాయతీలో కలిపారు. అలాగే చౌటిపల్లె పంచాయతీని ఓబన్నపేట పంచాయతీలో కలిపారు. దీంతో గత వైసీపీ ప్రభుత్వంలో దత్తాపురం వాసులు పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరించారు. తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా పంచాయతీలను వీలీనం చేయడంపై వారు మండిపడుతున్నారు.

దత్తాపురం గ్రామ ప్రజలు ఉంటున్న కె.సుగుమంచిపల్లె పంచాయతీ



పాత పంచాయతీలను కొనసాగించాలి

గండికోట ప్రాజెక్టు కింద ముంపునకు గురికాక ముందు మండలంలో 28 పంచాయతీలు ఉండేవి. ప్రస్తుతం వీలినం చేయడంతో 24 పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. 28 పంచాయతీల్లోని నాలుగు పంచాయతీలు చౌటిపల్లె, దత్తాపురం, బుక్కపట్నం, కె.బొమ్మేపల్లెలు వీలీనం కావడంతో ప్రస్తుతం 24 పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. దీంతో పంచాయతీలకు వచ్చే నిధులను కోల్పోవడంతో పాటు, ఏళ్ల కాలం నుంచి తమ పంచాయతీలతో ఉన్న సెంటిమెంటును కోల్పోతున్నామని నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం పైనే ఆశలు

ఈ మధ్యన మంత్రి నిమ్మలరామానాయుడు గండికోట ప్రాజెక్టుకు వచ్చినప్పుడు ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. దీంతో కూటమి ప్రభుత్వంపైనే ముంపువాసులు ఆశలు పెట్టుకున్నారు.



గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలి

పంచాయతీల పునర్విభజనకు సంబంధించి నిర్వాసితులు కోర్టులో కేసు వేయగా ప్రభుత్వంతో పరిష్కరించుకోవాలని కోర్టు తెలిపింది. ప్రభుత్వంలో ఉన్న పెద్దలతో పాటు కలెక్టరు, ఇతర అధికారులతో కలిసి గ్రామసభల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది.

-నాగప్రసాద్, ఎంపీడీవో, కొండాపురం

మా పంచాయతీలను గతంలో మాదిరిగానే ఉంచాలి



గండికోట ప్రాజెక్టు కింద భూములు, ఇళ్లు కోల్పోయాం. ముంపున కు గురైన మా పంచాయతీకి సంబంధించిన ప్రజలు పునరావాసం కింద కె.సుగుమంచిపల్లె రెవెన్యూ భూమిలో ఇళ్లు నిర్మించుకుంటే ఆ పంచాయతీలో కలిపారు. మా ఊరు-మాది అనే భావన ఉంటుంది కదా. గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మా పంచాయతీని పునర్విభజన చేసి గతంలో లాగానే ఉంచాలి.

-మేకల బాలనాగిరెడ్డి, దత్తాపురం

దానం చేయడంలోనే ఆత్మసంతృప్తి

- ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర నిపుణుడు ముద్దల సురేష్‌బాబు



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణుడు సురేష్‌బాబు

కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఎందరో నిరుపేదలున్నారని, అలాంటి వారికి పర్వదినాల్లో అయినా కాసింత మానవత్వంతో వున్న దానిలో కొంత భాగం దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణుడు ముద్దల సురేష్‌బాబు కోరారు. నూతన సంవత్సరం, ఆయన తనయుడు శశాంక్ దేవేద్ జన్మదినం పురస్కరించుకుని బుధవారం ఎన్‌జీఓ కాలనీలోని ఆయన స్వగృహంలో కన్నుల పండువగా నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు. తొలుత కేక్ కట్‌చేసి పేద మహిళలకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ సంపాదనే ధ్యేయంగా కొందరు జీవిస్తుంటారని, ఎంత సంపాదించినా చివరకు మనతో పాటు ఏమీ తీసుకుపోలేమనే సంగతి గుర్తెరగాలన్నారు. మనకున్న కొంతలో కొంత పేదలకు పంచినపుడే నిజమైన ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మనోహర్, స్తోత్రరాజ్, జాన్, సుజాత, నిర్మల, బుజ్జి, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై వైసీపీ నేతల దాడి

- పోలీసులకు ఫిర్యాదు



గాయపడిన మహిళలు రమీజాబీ, రహీమాబీ

పెద్దతిప్పసముద్రం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు ఇద్దరు మహిళలపై దాడి చేసి గాయపర్చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మహిళల సమాచారం మేరకు... మండలంలోని కందుకూరు గ్రామంలోని గుగ్గిళ్ల వీధికి చెందిన రమీజాబీ, రహీమాబీ అనే ఇద్దరు మహిళలు టీడీపీకి సానుభూతిపరులుగా ఉన్నారన్న కక్షతో వారిపై అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సుబ్బరాము అతని కుమారుడు ప్రసాద్‌లు మహిళలపై వేటకొడవళ్లతో దాడి చేసి గాయపరిచారని బుధవారం పీటీఎం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమను ఎన్నో సార్లు కొట్టి గాయపరచడమే కాకుండా తమపైనే కేసులు బనాయించారని వారు వాపోయారు.

భక్తులతో కిటకిటలాడిన గండి క్షేత్రం





ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి, దర్శనం చేసుకుంటున్న మహిళా భక్తులు

చక్రాయపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం గండిక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం కావడంతో భక్తులు గండికి విరి విగా వచ్చారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాకు చెందిన గుర్రంకొండ, తంబళ్లపల్లె, చిత్తూరు, చెర్లోపల్లె గ్రామాలకు చెందిన భక్తులు ఆంజనేయస్వామి మాల ధరించి పాదయాత్రగా గండికి చేరుకున్నారు. అలాగే రాయలసీమ జిల్లాల నుంచి కూడా భక్తులు భారీగా గండికి చేరుకున్నారు. ఉదయం 10గంటల వరకు అంతగా కనిపించని భక్తులు ఆ తర్వాత తాకిడి ఎక్కువైంది. సాయంత్రం 4గంటల వరకు భక్తుల రద్దీ కనిపించింది. వచ్చిన భక్తుల కోసం సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకుడు, మాజీ చైర్మన్ వెంకటస్వామి ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకులు కేసరి, రాజారమేష్‌లు ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకరణగావించి భక్తులకు తీర్థప్రసాదాలు నొసంగారు. కాగా, ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు దాదాపు 50 మందితో పాటు పలువురు మహిళలు స్వామి వారికి సేవ చేశారు.

అన్నదానానికి విరాళాలు: గండి క్షేత్రంలో జరిగే నిత్యన్నదాన పథకానికి దాతల ద్వారా, కౌంటర్ల ద్వారా విరాళాలు విరివిగా వచ్చాయి. నీల కంఠారెడ్డి జ్ఞాపకార్థం రాచమల్లు లక్ష్మీదేవమ్మ, అల్లుడు పి.వెంకటరామిరెడ్డి, భార్య అఖిల రూ.100116 విరాళంగా ఇచ్చారు. మొత్తంగా రూ.1,95,565 విరాళాలు వచ్చాయి. తాత్కాలిక హుండీ ద్వారా రూ.15367 వచ్చింది. మొత్తంగా రూ.5,81,172 ఆదాయం వచ్చింది.

కమనీయం వృషభాచలేశ్వరుడి కల్యాణం



వేంపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున ఎద్దుల కొండపై వెలసిన వృషభాచలేశ్వరుడి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మాజీ సర్పంచు రామలింగయ్య కుమారుడు శరత్ బాబు దంపతుల ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవం జరిగింది. వృషభాచలేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వేంపల్లె సర్పంచు ఆర్.శ్రీను, ఆర్.వేణు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం చేశారు. కల్యాణోత్సవానికి భారీగా భక్తులు తరలివచ్చారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లో పదోన్నతులు, బదిలీలు

కలికిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించారు. ఈమేరకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న వారికి హెచ్‌ఓడీలుగా, సీనియర్ హెచ్‌ఓడీలకు ప్రిన్సిపాల్స్‌గా ప్రమోషన్లు ఇచ్చారు. పదోన్నతులు పొందిన వారిని ఇతర కళాశాలల్లో నియమించారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జనరల్ సెక్షన్ హెచ్‌ఓడీగా పనిచేస్తున్న డాక్టర్ డీఆర్ఎస్ గంగస్వామికి పదోన్నతి కల్పించి వేంపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. అలాగే శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న యు.రవీంద్రనాథ్‌ను మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ హెచ్‌ఓడీగా నియమించారు. కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న ఎం.అమరనాథను తిరుపతి జిల్లా పుత్తూరు నియోజకవర్గంలోని పిల్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీగా నియమించారు. ఈమేరకు రాష్ట్ర సాంకేతిక విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణశాఖ కార్యదర్శి కోన శశిధర్ వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



పెండ్లిమర్రి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ పగడాలపల్లె క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల నరేంద్ర (35) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా.. ద్విచక్ర వాహనంలో వస్తూ వాహనం అదుపు తప్పి ఎదురుగా ఉన్న క్యాంపర్ వాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతని స్వగ్రాహం నందిమండలం వాసి అని తెలుస్తోంది. కడపకు వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు.

ఆటో ఢీకొని విద్యార్థినికి తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడ్డ విద్యార్థిని నవ్య

ములకలచెరువు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆటో ఢీకొనడంతో ఇంటర్ విద్యార్థిని తీవ్రంగా గాయపడ్డ సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... మండలంలోని దుగుసానిపల్లెకు చెందిన రైతు నాగరాజు కుమార్తె నవ్య (17) ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈ క్రమంలో ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ద్విచక్రవాహనంలో నవ్య సోంపాళ్యంలోని చెన్నకేశవస్వామి ఆలయానికి వెళ్లింది. అక్కడ దర్శనం అనంతరం తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గ మధ్యంలోని రెడ్డివారిపల్లె క్రాస్ వద్ద ఆటో వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో విద్యార్థినికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్సులో చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రూయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంబరాన్నంటిన 'నూతన' సంబరాలు

యువత దూకుడుకు పోలీసుల బ్రేకులు ● ప్రధాన కూడళ్లలో బారికేడ్ల ఏర్పాటు ● ముమ్మరంగా పోలీసుల గస్తీ ● ప్రజాప్రతినిధులు, అధికారులకు పలువురి శుభాకాంక్షలు



దేవుని కడపలో ముస్తాబైన శ్రీవారు - దర్శించుకుంటున్న భక్తులు - వైవీయూలో కేక్ కట్ చేస్తున్న వీసీ కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ పద్మ - న్యూనేటివ్ కృపా చర్చిలో కేక్ కటింగ్...

కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): 2025 నూతన సంవత్సరం వేడుకలను జిల్లా, నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో చేసుకున్నారు. 2024కు వీడ్కోలు పలుకుతూ 2025కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు ప్రజలంతా ఉత్సాహంగా కేక్‌లు కట్‌చేసి కుటుంబ సభ్యులతో కలిసి ఒకరికొకరు తినిపించుకుని ఇళ్లలోనే సంబరాలు చేసుకున్నారు. మరికొందరు స్వీట్లు పంచుకుంటూ ఆనందం పంచుకున్నారు.

యువత దూకుడుకు బ్రేకులు

డిసెంబరు 31వ తేదీ రాక కోసం యువత ఆత్రంగా ఎదురుచూస్తుంటారు. ఆ రోజు రాత్రి 9 గంటల తర్వాత రోడ్లపైకి చేరి బైక్ విన్యాసాలతో రోడ్లపై తిరిగే వారిని భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. ఒక్కో సారి వారే ప్రమాదాల బారిన పడుతుంటారు. బైక్‌ల స్టాండ్‌ను రోడ్డుకు ఆనించి వేగంగా నడుపుతూ నిప్పురవ్వలు వెదజల్లుతుంటే అరుపులు.. కేకలేస్తూ చిందులేసేవారు. మరి కొన్ని ప్రాంతాల్లో ఒక బైక్‌లో ముగ్గురు.. నలుగురు చొప్పున వెళుతూ ఇతరుల వాహనాలకు ఇబ్బందులు కలిగేలా వాహనాన్ని తిప్పుతూ ముందుకు సాగేవారు. ఈదఫా పోలీసులు వాటిని నిలుపుదల చేసి రాత్రి 12 గంటలకు యువకులు ఇంటిదారి పట్టేలా చర్యలు చేపట్టారు. మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలను రోడ్లపై నడిపి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ అల్లర్లకు పాల్పడితే తాట తీస్తామని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేయడంతో రాత్రి 10 తర్వాత యువకులను ఇంటి నుంచి బయటకు రానీయకుండా కట్టుదిట్టం చేయడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. మంగళవారం రాత్రి 10 నుంచే డ్రంకన్ డ్రైవ్ తనిఖీ ముమ్మరం చేయడంతో యువత బెంబేలెత్తేశారు. ప్రధాన కూడళ్లలో గస్తీ సిద్ధం చేయడంతో యువత ఇళ్ల వద్దే కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకలు చేసుకున్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల సందడి

నూతన సంవత్సరంలో శ్రీవారిని దర్శించుకుంటే శుభాలు కలుగుతాయనే విశ్వాసం భక్తుల్లో మెండుగా వుంటుంది. ఆమేరకు బుధవారం తిరుమల తొలిగడప దేవుని కడపలో వెలసిన లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయానికి తెల్లవారు జాము నుంచే భక్తుల సందడి నెలకొంది. దీంతో టీటీడీ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారి దర్శనం త్వరితగతిన లభించేలా ఏర్పాట్లు చేశారు. కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా నివాసంలో 28వ డివిజన్ నేతలు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు వేడుకలు చేశారు.

పులివెందుల నియోజకవర్గంలో

పులివెందుల టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి నివాసంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, పులివెందుల తహసీల్దారు మహ్మద్ నజీర్, ఎలక్షన్ అధికారి క్రిష్ణమోహన్, సర్వేయర్లు, లింగాల మండలం రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దారు ఈశ్వరయ్య, డిప్యూటీ తహసీల్దారు నరేంద్ర, రీసర్వే డిప్యూటీ తహసీల్దారు రమణారెడ్డి, ఇన్‌చార్జ్ ఆర్‌ఐ డాక్టర్ యాదాటి రామగంగాధర్‌రెడ్డి యాదవ, వీఆర్వోలు నారాయణ, రామాంజనేయులు, అంజి, నాగార్జున, మనోజ్ పాల్గొన్నారు.

మద్యం ప్రియులకు కాసింత విడుపు

చెన్నూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా మద్యం ప్రియులను కట్టడి చేసిన పోలీసు అధికారులు చెన్నూరు మండలంలో మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో చేసుకున్నారు. 2025కు స్వాగతం పలుకుతూ బాణసంచా పేల్చారు. యువత రోడ్లపై హల్‌చల్ చేశారు. మద్యం కొనుగోలు చేసిన యువత పలు చోట్ల రోడ్ల పక్కనే లైట్ల కింద మద్యం సేవిస్తూ కనిపించారు. స్థానిక కొత్త రోడ్డులో నూతన సంవత్సర వేడుకలను ఆహ్వానిస్తూ హ్యాపీన్యూ ఇయర్ కేక్‌ల అమ్మకాలు భారీగా జరిగాయి. ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. చౌడేశ్వరాలయం, వెంకటేశ్వరాలయం, నాగలింగేశ్వరాలయం, మల్లేశ్వరాలయం, రామలింగేశ్వరాలయంలో మూల విరాట్టు మూర్తులకు పూజాది కార్యక్రమాలు జరిగాయి. చెన్నూరు ఎంపీడీఓ కార్యాలయం, పోలీసుస్టేషన్, తహసీల్దారు కార్యాలయాల్లో ఉద్యోగులు శుభాకాంక్షలు తెలపగా, స్థానికులు ఉద్యోగులకు మిఠాయిలు అందించి శుభాకాంక్షలు చెప్పారు.

కమలాపురం మండలంలో...

కమలాపురం రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో 2025 శుభాకాంక్షలు ప్రకటించుకుంటూ ఘనంగా నిర్వహించారు. ఆర్సీఎం చర్చిలో ఫాదర్ రాజేశ్ ఆధ్వర్యంలో దివ్యబలి పూజ సమర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సీఎస్ఐ చర్చిలో యువతీ యువకులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మాచిరెడ్డిపల్లె వద్ద టీడీపీ యువనేత పుత్తా లక్ష్మిరెడ్డి తన అభిమానులతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నేతలు ఖాదర్‌బాషా, వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. టీడీపీ నేతలు సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, శంకర్‌యాదవ్, సుబ్బరాయుడు, సుబ్బరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైవీయులో 'నూతన' వేడుకలు

కడప ఎడ్యుకేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

వీరపునాయునిపల్లె మండలంలో....

వీరపునాయునిపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను చేసుకున్నారు. సంగమేశ్వర విద్యాసంస్థల అధినేత, కరస్పాండెంట్ ఒంటిగారి వెంకట సుబ్బనాయుడుకు సంగమేశ్వర పాఠశాలల సిబ్బంది, వీఆర్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, నేతాజీ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్వీఆర్ఎస్ఎం బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ సుధీర్, రిటైర్డ్ అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

విశ్వప్రగతి చిట్స్‌లో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న విశ్వప్రగతి చిట్స్ మేనేజింగ్ డైరక్టర్ తుంగా రమణయ్య

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని విశ్వప్రగతి చిట్స్ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్వప్రగతి చిట్స్ మేనేజింగ్ డైరెక్టరు తుంగా రమణయ్య, డైరెక్టరు వెంకటేశ్ హాజరయ్యారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కొన్నేళ్లగా మా చిట్‌ఫండ్స్‌ను నమ్మి మా వ్యాపార అభివృద్ధిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చిట్‌ఫండ్స్ ద్వారా చేపడతామన్నారు. ఆకుతోట శంకరయ్య, ముత్యాల నరసింహులు, తిరుమలయ్య, వాసుదేవరెడ్డి, కొండయ్య, చిన్నయ్య, బుజ్జయ్య శ్రీనివాసులు, జమాల్‌రెడ్డి పాల్గొన్నారు.

శంకరాపురంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



టింబర్ డిపో శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక శంకరాపురంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు టింబర్ డిపో శ్రీనివాసులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటరు బాబు, మల్లి, సెల్‌బాషా, జనసేన నేత తుంగా రమణయ్య, జేవీ రమణ, శంకరాపురం యూత్ సభ్యులు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సుగుణాలను అలవరచుకోవాలి

సీనియర్ రాజయోగిని గీత దీదీ



కేక్ కట్ చేస్తున్న గీత దీదీ

కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో అయినా సుగుణాలను అలవరచుకోవాలని ఆంధ్ర-కర్నాటక సబ్‌జోన్ అదనపు ఇన్‌చార్జ్ సీనియర్ రాజయోగిని బి.కె. గీత దీదీ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని గీత దీదీ ఆధ్వర్యంలో బుధవారం ఓం శాంతి నగర్ లోని సేవా కేంద్రంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి సాధకులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ సమాజ ప్రజలందరి పట్ల శుభ భావనతో వుండాలన్నారు. కొత్త సంవత్సరంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని సాధన చేయాలన్నారు. బ్రహ్మకుమారి ప్రదీప అక్కయ్య, పలువురు బ్రహ్మకుమారి అక్కయ్యలు పాల్గొని మెడిటేషన్ చేయించారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎన్జీఓ సంఘం నేతలు



ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎన్జీఓ సంఘ నేతలు

కడప కలెక్టరేట్ జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, వైఎస్సార్ జిల్లా ఎన్జీఓ అధ్యక్షుడు బి.శ్రీనివాసులు విజయవాడలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, జీఎల్ఐ. సరెండర్ లీవ్‌లు పెండింగ్ బకాయిలు, పీఆర్సీ కమిటీ నియమాకం, 62 ఏళ్ల ఉద్యోగ విరమణ పెంపు, జీపీఎఫ్ గెజిట్ విడుదల తదితర అంశాలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారన్నారు.

ఆకర్షణీయంగా 2025 క్యాలెండర్

ఎస్టీయూ నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



ఎస్టీయూ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణలో కలెక్టర్ శ్రీధర్ - ఎస్టీఎఫ్ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న దృశ్యం

కడప నాగరాజుపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్టీయూ రూపొందించిన విజన్ 2025 క్యాలెండర్ ఆకర్షణీయంగా ఉందని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. రాష్ట్రో పాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సురేష్‌బాబు, కె.బాలగంగిరెడ్డి, పి.రమణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ బాష, సంగమేశ్వర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవరెడ్డి, కడపమండల అధ్యక్షులు ఎల్.జయరామ్, నగరశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సాధిక్ అలీ, సంజీవ్‌రాయుడు, చెన్నూరు మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కడప నగర కన్వీనర్ అబ్దుల్ వాజీద్, జిల్లా నాయకులు తులసీధర్, ఓబులేసు, మహబూబ్ బాష పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్సీకి ఎస్టీయూ వినతి

పులివెందుల టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల డీఏ, సరెండరు లీవు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలు చెల్లింపుపై చొరవ చూపి చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ సంఘం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డీఏ అరియర్స్ బిల్లులు చేసుకునే అవకాశం సీఎఫ్ఎంఎస్ లాగిన్‌లో కల్పించ లేదని, వెంటనే బిల్లులు క్లెయిం చేసుకునే అవకాశం కల్పించేలా చూడాలని కోరారు. ఫిబ్రవరి నెలలో గ్రూప్-2 పరీక్ష, మార్చి 26, 27న డిప్యూటీ ఈఓ పరీక్ష నిర్వహిస్తున్నందున అభ్యర్థులు ప్రిపేర్ కావడానికి తగినంత సమయం దొరకనందున డిప్యూటీ ఈఓ పరీక్షను మేలో నిర్వహించాలని, ఆన్‌లైన్‌లో నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు సిస్టమ్స్ ఇబ్బందులు పెట్టకుండా అభ్యర్థుల సంఖ్యను తగ్గించి పరీక్ష నిర్వహించాలని వారు కోరారు. అనంతరం ఎస్టీయూ డైరీ, క్యాలెండరును ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నేతలు బండి సుధాకర్‌రెడ్డి, ఎస్.దాదాపీర్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఏవీ సుధాకర్‌రెడ్డి, అంగడి నాగేంద్ర, శివారెడ్డి, జిల్లా బాధ్యులు కేవీ భాస్కర్‌రెడ్డి, మునిబాబు, శంకర్‌నాయక్, వనమాల సురేశ్, మహేశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగేశ్వర్‌రెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీఎఫ్ క్యాలెండర్...

కడప ఎడ్యుకేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్టీఎఫ్ జిల్లా కార్యాలయంలో నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర నేతలు వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, ఎస్టీఎఫ్ నేతలు శ్రీరాములు సలాం, శ్రీనివాసులు, శివ, రవిశంకర్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి.ఓబులేస్ యాదవ్, నిరుద్యోగ జేఏసీ రాష్ట్రకన్వీనర్ సిద్దిక్, జిల్లా విద్యార్థి సంఘ నేతలు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్...

కడప(వినాయకనగర్), జనవరి1 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఏపీటీఎఫ్ అమరావతి క్యాలెండర్‌ను డీఈఓ మునీర్‌ఖాన్ ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీవీ ప్రసాద్, రాధాక్రిష్ణ రాష్ట్ర, జిల్లా నేతలు ఈశ్వర్‌చంద్ర, అలీఖాన్, సాయి, ఉమాకాంతి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్ పాల్గొన్నారు.

జిల్లాను ప్రగతి పథంలో నడిపించండి

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్



కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని జిల్లాను ప్రగతిపథంలో నడిపించాలని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ కలెక్టర్ చెరకూరి శ్రీధర్‌ను కోరారు. ఆయన ఛాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పండ్లు, స్వీట్లు అందజేశారు.

వృద్ధాశ్రమం ఏర్పాటుకు కృషి

కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): అనాధలను అక్కున చేర్చుకుని కాసింత సేద తీరేందుకు వీలుగా నగరంలో అనాధ వృద్ధాశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తామని కడప జ్యూయలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల రాజమోహన్, గౌరవాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సలావుద్దీన్, గోవిందు నాగరాజు, సర్దార్‌ఖాన్, అఫ్జల్‌ఖాన్, వెల్లడించారు. నూతన సంవత్సరం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వైవీ స్ట్రీట్‌లోని ఎస్ఎల్‌వీ జ్యువెలర్స్ కార్యాలయంలో నిర్వహిచిన వేడుకలో అసోసియేషన్ ప్రతినిధులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు వీవీచలపతి, చాంద్‌బాష, ఇస్మాయిల్, మాధవాచారి, రామాంజనేయులు, రాఘవ, నరసింహ, బాబు, పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు

ఈఈ హరిసేవ్యానాయక్

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఏపీఎస్పీడీసీఎల్ కడప ఈఈ హరిసేవ్యా నాయక్ తెలిపారు. తొలివిడతగా కడప డివిజన్‌లో అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కడప డివిజన్‌లో ప్రయోగాత్మకంగా విద్యుత్ బిల్లులోనే క్యూఆర్ కోడ్‌ను ముద్రించి ఇస్తామన్నారు. జనవరి నుంచే ఇది అమల వుతుందన్నారు. ఇంట్లోనే ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, ఇతర యూపీఐ అప్లికేషన్ల ద్వారా బిల్లులు చెల్లించే అవకాశాన్ని సంస్థ కల్పిస్తుందన్నారు. కడప డివిజన్‌లో విజయవంతం అయితే జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సోమేశ్వరస్వామి సేవలో జడ్జి దంపతులు



జడ్జి దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): సోమేశ్వరస్వామి, అమ్మవార్లను జిల్లా జడ్జి శ్రీదేవి- రామారావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈ.ఓ. శ్రీధర్, అర్చకులు స్వాగతం పలికారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా అమర్‌నాథరెడ్డి

సింహాద్రిపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): బీజేపీ సింహాద్రిపురం మండల అధ్యక్షుడిగా సుంకేసుల అమర్‌నాథరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బుధవారం సింహాద్రిపురంలో బీజేపీ క్రియాశీలక సభ్యులు, పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు సమావేశమై అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పట్ల డీఈఓ వైఖరి సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీరాజా

కడప ఎడ్యుకేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల తనిఖీ సందర్భంగా ఉపాధ్యాయుల పట్ల డీఈఓ మీనాక్షి వ్యవహరిస్తున్న తీరు సరికాదని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు ఆరోపించారు. కడప యూటీఎఫ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ డీఈఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే బదిలీల్లో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పాఠశాలల తనిఖీ సమయంలో హెచ్‌ఎం, టీచర్లను ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. జిల్లాలో 829మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన ఘనత కడప జిల్లా డీఈఓకే దక్కుతుందన్నారు. ఏఓ ఒక విధంగా ఉపాధ్యాయులను వేధించడం జిల్లా విద్యాశాఖాధికారికి పరిపాటిగా మారిందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వైఖరిపై రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి డీఈఓపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జునరెడ్డి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, వి.మురళీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు రూతు ఆరోగ్యమేరీ తదితరులు పాల్గొన్నారు.

భర్త పింఛన్ భార్యకు పంపిణీ



ఖాసీంబికి పింఛన్ అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నేతలు

వేంపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భర్త మరణిస్తే నెలకే భార్యకు పింఛన్ అమలు చేస్తామన్నారు. ఇందులో భాగంగా వేంపల్లెలో 11వ వార్డులో నివసించే మహబూబ్ బాష ఇటీవల మరణించారు. ఆయన భార్య షేక్ ఖాసీంబికి ఈనెల నుంచే పింఛన్‌ను పంపిణీ చేశారు. ఆ వార్డులో టీడీపీ మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వల్లి దగ్గరుండి సచివాలయ కార్యదర్శి రాఘవేంద్ర ద్వారా పింఛన్ డబ్బు పంపిణీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు పింఛన్లు పేదలకు చేరడం అభినందనీయమని టీడీపీ నేతలు అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ నేతలు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా పాఠశాలలో 'నూతన' వేడుకలు

కడప ఎడ్యుకేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కడప నగరం అక్కాయపల్లె సాయిబాబా పాఠశాలలో బుధవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాఠశాల వైస్‌చైర్మన్ ఎంపీ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్ వేడుకలు





జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో భూపేశ్‌రెడ్డికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు, ఖాజీపేట.. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న పార్టీ నాయకులు

జమ్మలమడుగు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి. జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో అభిమానుల మధ్య భూపేశ్‌రెడ్డి సంబరాలు చేసుకున్నారు. కాగా నోట్ పుస్తకాలు, పెన్నులను జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని రామిరెడ్డిపల్లె రోడ్డులో మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాల, ముద్దనూరు రోడ్డులోని బాలికల బీసీ హాస్టల్ విద్యార్థులకు భూపేశ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, కూటమి నాయకులు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, గోనా పురుషోత్తంరెడ్డి, సంతోష్, మునీర్‌బాష, నల్లగట్ల బూసిరెడ్డి, తులసిరెడ్డి తదితర అభిమానులు పాల్గొన్నారు.

● **బీజేపీ కార్యాలయం..:** జమ్మలమడుగులోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి పలువురు కూటమి నాయకులు కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలదండలతో వచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ కార్యాలయంలో..: బుధవారం కొత్త సంవత్సర వేడుకల సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి ఆయన కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజ్జెల లక్షుమయ్య, దన్నవాడ మహేశ్వరరెడ్డి, పోరెడ్డి మహేశ్వరరెడ్డి, వంగల సుధాకర్‌రెడ్డి, గూడెం చెరువు నాగేశ్వరరెడ్డి, ముల్లా జానీ, కేకే రమణారెడ్డి, జి.కొండారెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు..: నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని బద్వేలు డివిజన్ వ్యాప్తంగా బుధవారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే బంధుమిత్రులకు, స్నేహితులకు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు సాధారణ ప్రజలు, మిఠాయిలు, పండ్లు సమర్పించి నూతన సంవత్సరంలో శుభం కలగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా పార్టీ నేతలకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. బద్వేలు పట్టణంలోని టీడీపీ యువనేత రితేష్‌రెడ్డికి, పోరుమామిళ్లలోని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధకు పలువురు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతికి కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొండాపురం..: మండలంలో న్యూఇయర్ వేడుకలను బుధవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేకులు కట్ చేసి న్యూఇయర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. పోలీసులు ఆంక్షలు విధించడంతో రోడ్లపైకి రాకుండా ఇళ్ల వద్దనే న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

మైదుకూరు రూరల్..: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల సంబరాలు, అంబరాన్ని అంటాయి. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌నుకలవడానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు,అనధికారులు క్యూ కట్టారు. పూలమాల,బోకే,శాలువలు ఇచ్చి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు,ఏపీ రవీంద్ర,ఆకుల కృష్ణయ్య,బండి తిరుమలేసు,రేనాడ్డి,మేకల బాబు, కొండపల్లి ఉమాకాంత్, మిల్లుశ్రీను,భీమయ్య,కిషోర్ యాదవ్,నేట్లపల్లి సుబ్బరాయుడు,వనిపెంట ఇస్మాయిల్,కటారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బద్వేలురూరల్..: తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్‌బాషా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిద్దవటంరోడ్డులోని మసీదు రూముల్లో ఉన్న కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిరెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, ముస్తాఫా, కంభం శివానందరెడ్డి, జాలా రాజన్న, రఫి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

కనమర్లపూటి వరప్రసాద్‌కు సన్మానం

బద్వేలు రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కనమర్లపూటి వరప్రసాద్‌ను ఆంగ్లనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ మాలెపాటి సునీల్‌కుమార్ శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్నిరకాలుగా అండదం డలు అందిస్తున్న కనమర్లపూటి వరప్రసాద్ భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లె మస్తాన్‌బాబు, కొప్పర్తి రక్కయ్య క్రిష్ణమూర్తి, వెంకటసుబ్బయ్య మదళ్లపల్లె వాసు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌కు బుధవారం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ప్రొద్దుటూరులోని తన నివాసంలో బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన టీడీపీ నేతలు మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, రేకలకుంట శివ, తెలుగుయువత అధ్యక్షుడు సన్నపూరి శ్రీను, యత్తపు ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, మల్లె బాలక్రిష్ణ, నాగరాజు, లింగందిన్నె సిద్దారెడ్డి లింగందిన్నె భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, మల్లేపల్లె సర్పంచ్ చిలమల నారాయణ, వార్డెన్ కొరపాటి ప్రభాకర్, భూమిరెడ్డి హరి, లింగలాదిన్నెపల్లె నరసింహారెడ్డి, బయనబోయిన గురప్ప, గుజ్జు రామాంజనేయులు, వెంకటేశ్, సాంబశివారెడ్డి, మేకల సుధాకర్, చిలమల నాగయ్య, సురేంద్ర, మస్తాన్, ఆవుల దస్తగిరి, జయరాం నాయుడు, తిప్పన రాఘవేంద్ర, తిప్పన మాధవ నాయుడు, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహగౌడ్, పూజాశివాయాదవ్ పాల్గొన్నారు.

దువ్వూరు..: దువ్వూరులో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ఇంటికి వెళ్లి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కార్యకర్తలు బొకేలు అందజేశారు.

చాపాడు..: 2025 నూతన సంవత్సరం సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు ఇచ్చి పూలదండలు, శాలువాలతో సన్మానించారు. మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పిచ్చపాటి మునిశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కిశోర్‌రెడ్డి, బయపురెడ్డి, అక్బర్‌సలీం, హర్షవర్ధన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, ఓబులేసు, రమణ, గంగరాజు, నరసింహారెడ్డి, నారపురెడ్డి, వీరశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయబ్‌రసూల్, నూకల బాబు, సుదర్శన్ పాల్గొన్నారు.

ఖాజీపేట..: మండల పరిధిలోని ప్రతి పల్లెలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజాము నుంచి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సాయిబాబా, అగ్రహారం శివాలయం, కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం, నాగనాదేశ్వరునికోన దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. అంతేకాక ప్రభుత్వ కార్యాలయాల్లోని సిబ్బంది ఉన్నతాధికారులకు పూలమాలవేసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మీరెడ్డిని నాయకులు సత్కరించారు.

● **పుట్టాను కలిసిన టీడీపీ నాయకులు..:** టీడీపీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, భూమాయపల్లె సర్పంచ్ వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు బొగ్గుల చంద్ర ఓబుళరెడ్డి, హరినాథరెడ్డి, కమలాపురం గౌస్, కదిరుల్లా, హబీబ్, నంద్యాల సుబ్బయ్య, పుల్లయ్యనాయుడు, వెంకటరామిరెడ్డి, దుంపలగట్టు రవీంద్రారెడ్డి, గోవిందు సుబ్బయ్య, నాగశివారెడ్డి, తదితరులు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్‌యాదవ్‌ను కలిసి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రగుంట్ల..: 2025 నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయాలు, కార్యాలయాల్లో సందడి నెలకొంది. ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీ నేతలను కలిసేందుకు బారీగా వెళ్లారు. కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు భారీగా జరుపుకున్నారు. కర్మాగారాల్లో కార్మికులు, ఉద్యోగులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.







బద్వేలు...రితేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ కమిషనర్, కనమర్లపూటి వరప్రసాద్‌ను సన్మానిస్తున్న సునీల్‌కుమార్, ఎర్రగుంట్ల ఆర్టీపీపీలో యూనియన్ కార్మికులు నూతన సంవత్సర వేడుకలుచేసుకుంటున్న దృశ్యం

ఘనంగా చర్చిలలో ప్రార్థనలు



రామేశ్వరం సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మైదుకూరు రోడ్డులోని ఎస్‌పీజీ-1, గోకుల్‌నగర్‌లోని ఎస్పీజీ-2 , దొరసానిపల్లెలోని ఎస్పీజీ-3, రామేశ్వరంలోని సీఎస్ఐ, జమ్మలమడుగు రోడ్డులోని ఆర్‌సీఎం చర్చిలలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అర్ధరాత్రి నుంచి బుధవారం వరకు ప్రార్థనలు కొనసాగాయి.

సుగుణాలను అలవరచుకోవాలి

సీనియర్ రాజయోగిని గీత దీదీ



కేక్ కట్ చేస్తున్న గీత దీది

కడప కల్చరల్ జనవరి 1, (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో అయినా సుగుణాలను అలవరచుకో వాలని ఆంధ్ర-కర్నాటక సబ్‌జోన్ అదనపు ఇన్‌చార్జ్ సీనియర్ రాజయోగిని బి.కె. గీత దీదీ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని గీత దీదీ ఆధ్వర్యంలో బుధవారం ఓం శాంతి నగర్ లోని సేవా కేంద్రంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి సాధకులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ సమాజ ప్రజలందరి పట్ల శుభ భావనతో వుండాలన్నారు. అనంతరం మెడిటేషన్ చేయించారు.

మంత్రిసవితను కలిసిన బోడెల బాబుల్‌రెడ్డి



ప్రొద్దుటూరు , జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : 2025 నూతన సంవత్సర సందర్భంగా కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితను టీడీపీ మండల అధ్యక్షుడు బోడెల బాబుల్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పెనుగొండలోని మంత్రి స్వగృహంకు వెళ్ళి ఆయన కలిశారు. కొత్త సంవత్సరంలోనైనా జిల్లాలో పనిచేసిన టీడీపీ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీనే నమ్ముకొని సేవలు అందిస్తున్న తమలాంటి వారికి పార్టీ న్యాయం చేయాలని కోరారు. అందుకు ఆమె తప్పకుండా ప్రతిపాదనలు పంపుతామని హామీఇచ్చినట్లు తెలిపారు.

వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రొద్దుటూరు , జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజును పలువురు కలిసి బుధవారం శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నయ్య పెన్నానగర్ సుధాకర్ కాల్వ కట్ట కుచెందిన సుబ్బయ్య దాసరిపల్లెకు చెందిన సుబ్బరాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా జొన్న పంట

మొదలైన కోతలు

రాజుపాలెం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : రబీలో సాగైన జొన్న రైతన్నలకు ఆశాజనకంగా కనిపిస్తోంది. సకాలంలో వర్షాలు పడడంతో మెట్ట ప్రాంతంలో పంట మంచి దిగుబడి వచ్చే విధంగా పండింది. మండలంలో టంగుటూరు, గాదెగూడూరు,వెంగలాయపల్లె తదితర గ్రామాల్లో 4200 ఎకరాల పైబడి ఈ పంట సాగులో ఉంది. అయితే పంట కోత దశకు రావడంతో రైతన్నలు జొన్న కోత పంటలు మొదలుపెట్టారు. పంట కోత దశ నుంచి దాదాపు 15 నుండి 20 రోజులు పొలాల్లోనే జొన్నపంట ఎండుదశకు చేరుతుందని తరువాత నూర్పిళ్లు మొదలుపెడతామని రైతులు తెలిపారు. ఏది ఏమైనా జొన్న రైతులకు కాస్త ఊరటే.



జొన్న పంట కోత కోస్తున్న దృశ్యం,దిగుబడి దిశగా ఉన్న పైరు

ఇంటింటికీ స్టీల్ బేసిన్‌లు పంపిణీ



స్టీల్ బేసిన్‌లు పంపిణీ చేస్తున్న గుణవంతరెడ్డి

ముద్దనూరు జనవరి1(ఆంధ్రజ్యోతి):ముద్దనూరు టౌన్‌లోని పేదల ఇంటింటికీ నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మండల బీజేపీ నాయకుడు మధుసూదనరెడ్డి, యువనాయకుడు గుణవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్టీల్ బేసిన్‌లు పంపిణీ చేశారు. దాదాపు 4వేల కుటుంబాలకు స్టీల్ బేసిన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో వీరు కరోనా సమయంలో ఆనందయ్య మందును ప్రజలకు ఉచితంగా అందించారు.ప్రతి ఏటా క్రిస్మస్, నూతన సంవత్సరం , సంక్రాంతి, రంజాన్ పండుగల సందర్భంగా పేదలకు నిత్యావసరాలు, గిఫ్ట్‌లు అందిస్తుంటారు.ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, రాజా యాదవ్, డీలర్ సుబ్బానాయుడు, నాగరాజు,మధునాయుడు, గఫూర్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర కేలండర్‌ను బుధవారం రాజీవ్‌పార్కులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్‌సుబాన్, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం,ఎంపీజే రాయలసీమ ఇన్‌చార్జి ఆయూబ్‌ఖాన్, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణాధ్యక్షుడు హుస్సేన్‌బాష, కార్యదర్శి మహమ్మద్‌రఫి, మహబూబ్‌బాష, చంద్ర, సయ్యద్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు టౌన్..: రాష్ట్రంలోని మూడున్నర లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు కావాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీరాములపేటలోని ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఓబులేసు, పుల్లయ్య, పరమేశ్వర్, చాంద్‌బాష, మధు, బాబా, నాగేంద్రారెడ్డి, జోసప్ప పాల్గొన్నారు.

దివ్యాంగులకు దోమతెరలు పంపిణీ



ప్రొద్దుటూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని దివ్యాంగులకు దోమతెరలను ఉచితంగా పంపిణీ చేశారు. బుధవారం కూరగాయల మార్కెట్ వద్ద దత్తుమియా అండ్ సన్స్, ఖాదర్‌వల్లి ఆధ్వర్యంలో దోమతెరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఆఫ్‌యూ దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ , దత్తూమియా సన్స్ కుటుంబ సభ్యులు లక్ష్మీనరసయ్య, మహమ్మద్‌రఫి, రఫీద్, సావిత్రి, వినోద్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



ప్రొద్దుటూరు , జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ 33 వవార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి కొనియాడారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి చంద్రన్న కానుక పేర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఆరోగ్యంగా బతకాలంటే పారిశుధ్య కార్మికులుఅందిస్తున్న సేవలు చాలా ప్రధానమైనవన్నారు. కరోనా లాంటివిపత్తులు వచ్చినా పారిశుధ్య కార్మికులు రోడ్ల మీదికి వచ్చి సైనికుల్లా పనిచేశారన్నారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు బాగు పడ్డాయి



పోరుమామిళ్లలోని మార్కెట్ సమీపంలో గుంతలు పూడ్చి తారు వేసిన దృశ్యం

పోరుమామిళ్ల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ హయాంలో గుంతలమయంగా ఉన్న రహదారులు కూటమి ప్రభుత్వం రాగానే వాటి రూపురేఖలు మారిపోయాయి. నాయకులు సంక్రాంతికల్లా గుంతలను పూడ్చి ప్రజలు, ప్రయాణికులకు సౌకర్యంగావంతం గా చేస్తామన్న హామీలు కార్యరూపం దాల్చాయి. పోరుమామిళ్లలోని ఆర్టీసీ బస్టాండు, చైతన్య స్కూలు వెళ్లే దారి, కూరగాయల మార్కెట్, సాయిబాబా దేవాలయం, పోలీసుస్టేషను వద్ద ఉన్న లోతైన గుంతలలో కంకర తోలి రోలర్‌తో లెవలింగ్ చేసి తారు వేయడంతో గుంతలన్నీ మాయమయ్యాయి. దీంతో ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతికల్లా ఈ నాలుగు మండలాల్లో ఉన్న ప్రధాన రహదారి గుంతల రూపురేఖలన్నీ మారిపోతాయని అధికారులు చెబుతున్నారు.

రేపు ఏకసభ్య కమిషన్ రాక

బద్వేలు, జనవరి1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కేంద్రప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయానికి సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ఈ నెల 3వ తేదీ కడపకు రానున్నట్లు ఏఎస్‌డబ్ల్యుఓ రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై పూర్తి స్థాయిలో ఉపకులాల నుంచి అభిప్రాయాల సేకరణలో భాగంగా ఈ కమిషన్ కడపకు రానుందన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ సంఘాలు,ఉపకులాల సభ్యులు తమ అభిప్రాయాలను వినతిపత్రాల రూపంలో అందజేయవచ్చన్నారు.